క్లుప్తంగా

వాజ్‌పేయికి నివాళి



నివాళి అర్పిస్తున్న బీజేపీ నాయకులు

జమ్మికుంట: పట్టణంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు ఆధ్వర్యంలో దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతిని శనివారం నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేందర్, పొనగంటి రవి, ఉడుగుల మహేందర్, మురికి మహేశ్, కాసర్ల రాములు, సందా మహేందర్, సరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రిని కలిసిన నాయకులు



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

రామడుగు: రుద్రారం రజక సంఘం భవనంతోపాటు బోరుబావి పంపు మంజూరుకు నిధులు కేటాయించాలని రజక సంఘం నాయకులు శనివారం కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. అధ్యక్ష, కార్యదర్శులు రాచకొండ సాయిలు, ఒరుగంటి వీరయ్య, సభ్యులు రవి, మహేశ్, బీజేపీ నాయకులు ఒంటెల కరుణాకర్‌రెడ్డి, కట్ట రవీందర్, రాజేంద్రచారి, ప్రశాంత్, అనిల్, తిరుపతి, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

కొత్తగట్టులో యూటర్న్ ఏర్పాటు చేయాలి



బండి సంజయ్‌కి వినతిపత్రం అందిస్తున్న గ్రామస్తులు

శంకరపట్నం: కొత్తగట్టు గ్రామ పంచాయతీ వద్ద ఎన్‌హెచ్ఏ(563) రోడ్డు నిర్మాణం జరుగుతున్నందున యూటర్న్ ఏర్పాటు చేయాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు గ్రామస్తులు వినతిపత్రం అందించారు. గ్రామం మధ్యలో జాతీయ రహదారి నిర్మాణం జరుగుతుండడంతో గ్రామ పంచాయితీ భవనం, సబ్ స్టేషన్, శ్మశాన వాటిక, పొలాల వద్దకు వెళ్లేందుకు 3 కిలోమీటర్ల దూరంలో నిర్మాణం చేస్తున్న యూటర్న్‌తో ఇబ్బందులు పడతామన్నారు. గ్రామ పంచాయతీ వద్ద యూటర్న్ ఏర్పాటు చేయాలని విన్నవించారు. కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్‌రెడ్డి తెలిపారు. జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, కొండాల్, శ్రీనివాస్, శ్యాంసుందర్‌రెడ్డి తదితరులున్నారు.

బండి సంజయ్‌కుమార్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

హుజూరాబాద్: రాష్ట్రంలోని దళితులపై మార్వాడీలు దాడులకు పాల్పడితే దాడి చేసిన వారికే మద్దతుగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ మాట్లాడడం సిగ్గుచేటని, వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని టీపీసీసీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ అట్రాసిటి రాష్ట్ర ఇన్‌చార్జి తిప్పారపు సంపత్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కార్యవర్గం ఎన్నిక



ఎన్నికైన సభ్యులు

శంకరపట్నం: పద్మశాలీ సంఘం తాడికల్ గ్రామ కార్యవర్గాన్ని శనివారం కుల బాంధవులు ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఓడ్నాల కోటేశ్వర్, ఉపాధ్యక్షుడిగా దుస్స శంకరయ్య ఎన్నికయ్యారు.

పంచాయతీ యూనియన్ మహాసభలు వాయిదా

హుజూరాబాద్: ఈనెల 17 నుంచి జరగాల్సిన గ్రామ పంచాయతీ యూనియన్ మహాసభలు వాయిదా వేసినట్లు సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి తేదీలను కమిటీ ఆదేశాల మేరకు తెలుపుతామన్నారు. భారీ వర్షాల కారణంగా, కొన్ని అనివార్య కారణాలతో వాయిదా వేసినట్లు చెప్పారు.

పైపులైన్ లీకేజీ

శంకరపట్నం: మెట్‌పల్లి గ్రామంలో పైపులైన్‌కు లీకేజీ ఏర్పడింది. గ్రామంలోని ఎస్సీకాలనీ, కుమ్మరివాడలో మంచినీరు 14 రోజులుగా సరఫరా కావడం లేదని కాలనీవాసులు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. సంబంధిత అధికారులు పట్టించుకొని మరమ్మతు చేపట్టి తాగునీరు సరఫరా చేయాలని కోరారు.

ప్రమాదం పక్కన ప్రయాణం





కేసీ క్యాంపు సమీపంలో ఎస్సారెస్పీ వంతెనపై దెబ్బతిన్న సైడ్ వాల్స్, ఇప్పలనర్సింగాపూర్ గ్రామానికి వెళ్లే ఎస్సారెస్పీ వంతెనపై గుంతలు, దెబ్బతిన్న సైడ్ వాల్స్

- దెబ్బతిన్న బ్రిడ్జి సైడ్ వాల్స్
- బిక్కుబిక్కుమంటూ ప్రయాణికుల రాకపోకలు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని ఆయా గ్రామాలకు వెళ్లే ప్రధాన రహదారులపై ఉన్న బ్రిడ్జి సైడ్స్ వాల్స్ దెబ్బతిని ప్రమాదకరంగా మారాయి. సైడ్ వాల్స్ పక్కనుంచి ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుండగా.. ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని ముందుకు సాగాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తుండడంపై ప్రయాణికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఎక్కడెక్కడంటే..?

తుమ్మనపల్లి గ్రామంలో కరీంనగర్–వరంగల్ ప్రధాన రహదారిపై ఉన్న వంతెన పక్కన సైడ్ వాల్స్ దెబ్బతిని ఉండడంతోపాటు రోడ్డు అధ్వానంగా ఉంది. ప్రస్తుతం వర్షాలు పడుతుండడంతో రహదారిపై భారీగా గుంతలు ఏర్పడ్డాయి. దీనికి తోడు బ్రిడ్జి ఇరుగ్గా ఉండడంతో రాత్రి ఇటువైపు నుంచి వాహనదారులు ప్రయాణం చేయాలంటేనే జంకుతున్నారు. ఈ వంతెన సమీపంలోనే ఎంతోమంది వాహనదారులు ప్రమాదాల బారిన పడిన ఘటనలు సైతం ఉన్నాయి. కొత్తపల్లి గ్రామ శివారులో సబ్ స్టేషన్ వద్దున్న బ్రిడ్జి దగ్గర కేసీ క్యాంపు సమీపంలో ఉన్న ఎస్సారెస్పీ వంతెన సైడ్ వాల్స్ దెబ్బతిని ప్రమాదకరంగా మారాయి. సైడ్ వాల్స్ దెబ్బతినడానికి ప్రధాన కారణం బ్రిడ్జి ఇరుగ్గా ఉండడమేనని వాహనదారులు పేర్కొంటున్నారు. ఇప్పలనర్సింగాపూర్ గ్రామానికి వెళ్లే దారిలో ఉన్న బ్రిడ్జి, బోర్నపల్లి గ్రామ శివారులో ఉన్న బ్రిడ్జి మరింత ఇరుగ్గా మారి ప్రమాదకరంగా మారాయి. ఈ వంతెనపై గుంతలు ఏర్పడడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

భారీ గుంతలు



మా గ్రామంలోని బ్రిడ్జిపై భారీ గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవల పడ్డ వర్షాలకు నీళ్లు నిలువుండి రాకపోకలు సాగించాలంటే భయమేత్తుంది. బ్రిడ్జి సైడ్ వాల్స్ సైతం దెబ్బతిన్నాయి. వంతెనలు ఇరుగ్గా మారాయి. వాహనాల రద్దీని బట్టి వంతెనల వద్ద రక్షణ చర్యలు తీసుకోవాలి.

– పిల్లి రవికుమార్, వాహనదారుడు, ఇప్పలనర్సింగాపూర్



వీణవంక: వల్భాపూర్ గ్రామ చెరువు కట్ట సమీపంలోని నీటి ప్లాంట్ నుంచి వచ్చే నీరు రోడ్డుపైకి చేరుతోంది. దీంతో రోడ్డు బురదమయంగా మారుతోందని, నడవడానికి ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డుపైకి నీరు రాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
సురేందర్, ఎంపీవో, వీణవంక, సెల్ నం.: 8179086949

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది.

మా ఫోన్ నంబర్లు: 9393557752, 9848408781, 8790144227

వేతన కార్మికులుగా గుర్తించని ప్రభుత్వాలు



మాట్లాడుతున్న శ్రీలత

చిగురుమామిడి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆశ కార్యకర్తలను వేతన కార్మికులుగా గుర్తించకపోవడం దారుణమని, 20 ఏళ్లుగా వైద్య రంగంలో అనేక పనులు చేస్తున్నారని, కనీస వేతనం కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వాలున్నాయని ఆశ కార్యకర్తల యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెల్ల శ్రీలత ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలో ఆశ కార్యకర్తల మండలస్థాయి సమావేశం నిర్వహించారు. ఈఎస్ఐ, పీఎఫ్, ప్రమాద బీమా సౌకర్యం, డ్యూటీ చార్ట్, స్థిర వేతనం కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. సమస్యల పరిష్కారం కోసం కార్యకర్తలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని అన్నారు. ఆశ కార్యకర్తల మండల యూనియన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా నాగెల్లి పద్మ, ప్రధాన కార్యదర్శిగా బోయిని ప్రియాంక, కోశాధికారిగా అంజలి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సీఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



ప్రమాదకరంగా విద్యుత్ స్తంభాలు

ఇల్లందకుంట: గడ్డివానిపల్లి నుంచి టేకుర్తికి వెళ్లే దారిలో రాయికుంట గట్టు వద్ద ఒరిగిన ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ స్తంభాలు ప్రమాదాలకు నిలయంగా మారాయి. ఎప్పుడు విద్యుత్ స్తంభం పడి ప్రమాదం జరుగుతోందనని రైతులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రధాన రహదారికి పక్కనే ఉన్న స్తంభాలు పూర్తిగా పక్కకు ఒరిగిపోయి కూలిపోవడానికి సిద్ధంగా ఉన్నా అధికారులు కన్నెత్తి చూడడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో సమస్య మరింత ప్రమాదకరంగా ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకొని స్తంభాలు సరి చేయాలని కోరుతున్నారు.

మన గణపతి మట్టి గణపతి పోస్టర్ ఆవిష్కరణ

కరీంనగర్‌కల్చరల్: హమ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 'మన గణపతి మట్టి గణపతి' నినాదంతో ముద్రించిన వాల్ పోస్టర్లను శనివారం సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ రఘురామన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఘురామన్ మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారు చేసిన విగ్రహాలను నెలకొల్పి వాటిని నిమజ్జనం చేసినప్పుడు జరిగే కాలుష్యాన్ని అరికట్టడానికి మనమందరం కృషి చేయాలన్నారు. అందుకోసం మనమందరం కూడా మట్టితో తయారు చేసిన విగ్రహాలను పూజించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు ధనపురి సాగర్, ట్రెజరర్ తాడువునూరి తిరుపతి, సభ్యులు హిమాసాయి, నయన్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

డీజే నిర్వాహకుడి బైండోవర్

కరీంనగర్‌రూరల్: తీగలగుట్టపల్లి పరిధిలోని సరస్వతినగర్‌లో శుక్రవారం అర్ధరాత్రి కొంతమంది యువకులు డీజే పాటలతో డ్యాన్సులు చేస్తున్నారని స్థానికుల ఫిర్యాదు మేరకు దాడి చేసి డీజే నిర్వాహకుడిని అదుపులోకి తీసుకున్నట్లు కరీంనగర్‌రూరల్ సీఐ నిరంజన్‌రెడ్డి తెలిపారు. అనుమతి లేకుండా డీజే నిర్వహిస్తున్న యజమాని మరోసారి ఇలాంటి పనిచేయకుండా తహసీల్దార్ ఎదుట శనివారం బైండోవర్ చేసినట్లు వివరించారు. డీజేలపై పూర్తిగా నిషేధమున్న దృష్ట్యా ఎవరూ వినియోగించకూడదని సూచించారు. గణపతి నవరాత్రోత్సవాల్లో డీజేలను నిర్వాహకులు ఉపయోగిస్తే చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.

దుర్శేడ్ పద్మశాలీ సంఘం ఎన్నిక

కరీంనగర్‌రూరల్: దుర్శేడ్ శ్రీపద్మశాలీ సేవాసంఘం కార్యవర్గాన్ని శనివారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నందాల తిరుపతి, గౌరవ అధ్యక్షులుగా వేముల వెంకటేశం, గాడ వీరేశం, ఉపాధ్యక్షుడిగా గాడ చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శిగా గాడ నర్సయ్య, కార్యదర్శిగా వేముల రాజేశం, సంయుక్త కార్యదర్శిగా గాడ రాజమహేందర్, కార్యనిర్వహణ కార్యదర్శిగా బోగ మధుసూదన్, కార్యవర్గ సభ్యులుగా గాడ శంకరయ్య, తిరుపతి, వేముల రాంచంద్రం, రాపెల్లి దత్తాద్రి, బోగ తిరుపతి ఎన్నికయ్యారు.

ఎమ్మెల్సీ కవితకు మట్టి గణపతి అందజేత



జమ్మికుంట: పట్టణానికి చెందిన తెలంగాణ యువత రాష్ట్ర అధ్యక్షుడు ఇమ్మడి సతీశ్ ఆధ్వర్యంలో రాబోయే వినాయక చవితి పర్వదిన వేడుకలను పురస్కరించుకొని రాష్ట్రవ్యాప్తంగా మట్టి గణపతి విగ్రహాల పంపిణీలో భాగంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితను ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి మట్టి గణపతిని శనివారం అందజేశారు. ప్రకృతి, పర్యావరణ పరిరక్షణ, రాబోయే తరాలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలనే సేవాభావంతో మట్టి గణపతుల పంపిణీ నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని వీఐపీలు, రాజకీయ నాయకులు, ప్రముఖులు, సినిమా ఇండస్ట్రీ ప్రముఖులకు మట్టి గణపతులు అందజేసి పర్యావరణ పరిరక్షణపై వారి మాటల్లో రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కల్పించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. మట్టి గణపతులనే పూజించాలని కోరామన్నారు.

పాపన్న జయంతి అధికారికంగా నిర్వహించడం సంతోషం



కలెక్టర్‌కు ఆహ్వాన పత్రిక అందిస్తున్న నాయకులు

చిగురుమామిడి: తెలంగాణ తొలి తరం వీర యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషించదగ్గ విషయమని గీతా కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బుర్ర పర్శరాములుగౌడ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 18న నిర్వహించే జయంతి వేడుకలకు హాజరు కావాలని కలెక్టర్ పమేలా సత్పతి, కరీంనగర్ మున్సిపల్ కమిషనర్‌కు ఆహ్వాన పత్రిక అందించామన్నారు. జిల్లా కేంద్రాలతోపాటు మండల కేంద్రాల్లో కూడా అధికారికంగా జయంతి ఉత్సవాలు నిర్వహించేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కోడూరి పర్శరాములుగౌడ్ ఉన్నారు.

పరామర్శ



పరామర్శిస్తున్న ఎంపీ ఈటల

జమ్మికుంట: పట్టణంలోని మారుతీనగర్‌లో నివాసముంటున్న మావోయిస్టు పార్టీ హుజూరాబాద్ ఏరియా మాజీ దళ కమాండర్‌గా పని చేసిన కవ్వపల్లి రవి అలియాస్ రమేశ్‌ను మాజీ మంత్రి, మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ శనివారం రాత్రి పరామర్శించారు. హుజూరాబాద్ ఏరియాలో మావోయిస్టు పార్టీ దళ కమాండర్‌గా పని చేసి లొంగిపోయాడు. ఇటీవల క్యాన్సర్ సోకి చికిత్స పొందుతున్నాడు. ధైర్యంగా ఉండాలని, ఆదుకుంటామని హామీ ఇచ్చారు. బీజేపీ నాయకులు శీలం శ్రీనివాస్, ఎర్రబెల్లి సంపత్‌రావు, నాయకులున్నారు.

గన్నేరువరం: గన్నేరువరం, ఖాసీంపేట గ్రామాల్లో చంద్రయ్య, రాజేల్లయ్య, రాజవ్వ, లచ్చవ్వ, సాగర్ ఇటీవల మృతిచెందగా.. వారి కుటుంబాలను బీజేపీ మానకొండూర్ నియోజకవర్గ కన్వీనర్ ముత్యాల జగన్‌రెడ్డి శనివారం పరామర్శించారు. ఎంజేఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి 25 కిలోల బియ్యం, 5 కిలోల నూనె అందజేశారు. నగునూరి శంకర్, మునిగంటి సత్తయ్య, గడ్డం సుమిత్‌రెడ్డి, తాళ్లపల్లి పర్శరామ్‌గౌడ్, బుర్ర శ్రీనివాస్, వీరగోని వెంకటేశ్, బామండ్ల రాజు, నందికొండ సురేందర్‌రెడ్డి, గుంటి అంజి, సుమన్, బామండ్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుపై వాహనాలతో తిప్పలు

వీణవంక: మండల కేంద్రంలోని యూనియన్ బ్యాంకు ఎదుట రోడ్డుపైనే బైకులు పార్కింగ్ చేయడంతో ఇతర వాహనదారులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బ్యాంకు ఎదుట ఖాళీ స్థలం లేకపోవడంతో వీణవంక–జమ్మికుంట ప్రధాన రోడ్డుపై వాహనాలను నిలుపుతున్నారు. ఆర్టీసీ బస్సులు, లారీలు, కార్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. పోలీసులు పలుమార్లు హెచ్చరించినా తీరు మారడం లేదు. ఇకనైనా రోడ్డుపై వాహనాలు నిలపకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.







హుజూరాబాద్‌లో కృష్ణుడు, గోపిక వేషధారణలో చిన్నారులు



మన్నెంపల్లిలో మన్విక్



తిమ్మాపూర్‌లో..

గోకుల కృష్ణ.. గోపాల కృష్ణ..

హుజూరాబాద్: జిల్లాలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. కృష్ణుడు, గోపిక వేషధారణలో చిన్నారులు అలరించారు. దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హుజూరాబాద్‌లోని గాంధీనగర్ రోడ్డులో ఉట్టి కార్యక్రమం ఆకట్టుకుంది.



ఉట్టి కొట్టే కార్యక్రమం ప్రారంభిస్తున్న ఎస్సై శ్రీకాంత్



విజేతలకు బహుమతులు అందిస్తున్న కార్తికేయ యాజమాన్యం

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్ సమీపంలోని కార్తికేయ హాస్టల్ ఆధ్వర్యంలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉట్టి కుండ పగలగొట్టి వేడుక వైభవంగా చేపట్టారు. అంతకుముందు ఎస్సై శ్రీకాంత్‌గౌడ్ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు చెడు మార్గంలో నడవకుండా లక్ష్యం కోసం ముందుకెళ్లాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు బత్తుల అపర్ణ, గౌతమ్, హిమాన్షు, మిర్చి యార్డు నిర్వాహకులు శ్రీనివాస్, వర్ధన్, లక్ష్మణ్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

– తిమ్మాపూర్

ఏసీపీ, సీఐని కలిసిన నాయకులు

విద్యానగర్(కరీంనగర్): కరీంనగర్‌రూరల్ ఏసీపీగా విజయ్‌కుమార్, కరీంనగర్ వన్‌టౌన్ సీఐ రామచంద్రరావును శనివారం భీమ్ ఆర్మీ జిల్లా, పట్టణ కమిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.